


## బాధ్యతలను సక్రమంగా నిర్వహించిన వారికే తగిన పదవులు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి**

**సిద్దిపేట, ఆగస్టు 02 (వుదయం బ్యూరో)**

కాంగ్రెస్ పార్టీలో అప్పగించిన బాధ్య తలను సక్రమంగా నిర్వహించే ప్రతి ఒక్కరికీ తగిన పదవులు, గుర్తింపు దక్కుతాయని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం సిద్దిపేటలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి కమిటీ ముఖ్య సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లాలోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి పార్టీ ప్రో గ్రామ్ ఇంచార్జులను నియమించారు. అనంతరం అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ నాయకులు గ్రామస్థాయి నుండి కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి, వారిని ఉన్నత స్థాయికి తీసు కురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి, ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. అలాగే, పార్టీ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా నాయకులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు చిలుకూరి మహేందర్ రెడ్డి, జనరల్ సె క్రటరీ ప్రతీక్ రెడ్డి, ఇమ్మడి శివలక్ష్మి, ఎగ్జి క్యూటివ్ మెంబర్ లింగారావుతో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఏఐటీయూసీ వరంగల్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలి

**సివిల్ సప్లై హమాలి కార్మిక రాష్ట్ర అధ్యక్షులు గూంపల్లి మునీశ్వరుడు.**

**నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 2**

ఆగస్టు 4, 5 తేదీలలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించనున్న ఏఐటీయూసీ వరంగల్ జిల్లా నాలుగో మహాసభలను కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సివిల్ సప్లై హమాలి కార్మిక రాష్ట్ర అధ్య క్షులు గూంపల్లి మునీశ్వరుడు పిలు పునిచ్చారు. నర్సంపేటలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశ లు పోరాటం చేస్తున్న చారిత్రాత్మక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, కార్మిక సంక్షేమం వంటి అంశాలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. హమాలి, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికు లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కావెంజర్లు, గుమస్తాలు తదితర అసంఘటిత రంగ కార్మికులం దరూ ఈ జిల్లా మహాసభలకు తప్పని సరిగా హాజరై కార్మిక హక్కుల పరిర క్షణ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. కార్మికుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలిచే ఎర్రజెండా ఏఐటీయూసీ అని, కార్మికుల చెమటను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తుల విధానాలకు వ్యతి రేకంగా నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐటీయూసీ అని గూంపల్లి మునీశ్వరుడు పేర్కొన్నారు. కార్మిక ఐక్యత ద్వారానే హక్కులు సాధ్యమ వుతాయని, అందరూ మహాసభల విజయానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కా ర్యదర్శి అక్కపెల్లి రమేష్, ఇల్లందుల సాంబయ్య, ఎడ్ల నాగులు, ఓదెల కనకమల్లు, చీకటి నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల పలువురు మృతుల కుటుంబాలను పరామర్శలు

**మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు.**

**పర్వతగిరి , ఆగస్టు 2 ( వుదయం ప్రతినిధి ):**



పర్వతగిరి మండలం లోని పలు గ్రా మాల్లో మృతుల కుటుంబాలను,క్షత గాత్రులను ఆదివారం సీనియర్ నేత, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు పరామర్శించారు. తొలుత నిన్న గుం టూరుపల్లి వద్ద ఆక్సిడెంట్ లో చేయవి రిగిన సిరికొండ ప్రశాంత్ ను ఏంజిఏం లో పరామర్శించి ధైర్యం చెప్పి,దౌలత్ నగర్ లో విలేఖరి గడ్డం కరుణాకర్ తండ్రి గడ్డం సైదులు ఇటీవల మృతి చెందగా ఓదార్చి, అన్నారంషరీఫ్ గ్రామంలో మాజీ రైతు బంధు అధ్యక్షు లు ఈరగాని సాంబయ్య కీ.శే.సతీమణి సంవత్సరీకంలో పాల్గొన్నారు. తదుపరి ప్రప్రథమంగా నూతన సర్పంచ్ గా గెలిచిన మహేందర్ స్వగృహంలో అడుగిడిన సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఆయన వెంట సర్పంచ్ గాడిపెల్లి మహేం దర్,మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్ రావు, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు మహమ్మద్ సర్వర్, మాజీ సర్పంచ్ లు గోనె సంపత్, బాబు, తెలుగు దేశం నాయకులు,క్రిష్ణ,జనగాం వెంకటేశ్వ ర్లు, నాయకులు రామ్మూర్తి,కుమార్, ఉదయ్, కొయ్యడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## రోళ్లకల్ లో మూడు నర్సింహా మృతదేహం నకు నివాళులు

**మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్**

**పర్వతగిరి , ఆగస్టు 2 ( వుదయం ప్రతినిధి )**

పర్వతగిరి మండలం రోళ్లకల్ గ్రామం లో మూడు నర్సింహా ఆదివారం ఉదయం హార్ట్ స్ట్రోక్ రావడం తో అక్కడ ఎక్కడికే కూలి పోవడం జరిగింది. అవార్త విన్న సర్పంచ్ దేవి మంగ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు లు జాటోత్ శ్రీనివాస్ నాయక్ సర్పంచ్ దేవి మంగ్య నాయక్ మూడు నర్సింహా మృతదేహం నకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ పరామర్శలో ఉప సర్పంచ్ ప్రశాంత్, మాజీ సర్పంచ్ జనగాం సమ్మయ్య , మాజీ సర్పంచ్ లునవత్ భీలు నాయక్ , బీసీ నాయకుడు లింగం, ఎస్సీ సీనియర్ నాయకులు , బొట్ల కనకరాజు గోరుగు ట్ట తండా సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్ , నారాయణ పురం సర్పంచ్ జంప నాయక్ , మైనర్టీ నాయకురాలు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో ఘనంగా 26వ స్నాతకోత్సవం

**1,510 మందికి పట్టాల ప్రదానం**

**హత్నూర , ఆగస్టు 2: వుదయం ప్రతినిధి :**



నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ) లో ఆదివారం 26వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా యూజీ, పీజీ కోర్సులకు చెందిన మొత్తం 1,510 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. వివిధ విభా గాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వర్ణ పతకాలు, విశిష్ట అవార్డులు అందజేశారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డా. ఎ. జయలక్ష్మి మాట్లాడు తూ, జీవితాంతం నేర్చుకునే తత్వంతో ముందుకు సాగాలని పట్టభద్రులకు సూచించారు. ఆత్మవిశ్వాసం, క్రమశి క్షణ, అంకితభావంతో ఉన్నత లక్ష్యాల ను సాధించాలని ఆకాంక్షించారు.
శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఉపాధ్య క్షులు రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లా డుతూ, వృత్తి జీవితంలో విజయానికి సామర్థ్యం, పరిస్థితులకు అనుగుణంగా మారగల నైపుణ్యం, విభిన్న రంగాల పరిజ్ఞానాన్ని సమన్వయం చేసుకునే దృక్పథం అవసరమన్నారు.
కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే విద్యార్థుల విద్యా, పరిశోధన, ప్లేస్‌మెంట్ విజయాలను అభినందిస్తూ స్నాతకోత్సవాన్ని ప్రారంభించారు. డై రెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్ విలువలతో కూడిన జీవితం గడుపుతూ విజ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా పద్మభూషణ్ డా. బి.వి. రాజు మెమోరియల్ అవార్డు-2026ను బయోమెడికల్ ఇంజినీరింగ్ విద్యా ర్థి గడ్డం సాయి లిఖిత్ కుమార్ రెడ్డి అందుకోగా, బెస్ట్ అవుట్ గోయింగ్ అకడమిక్ అవార్డు-2026ను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విద్యార్థిని గోపిశెట్టి సౌమ్య అందుకున్నారు.
కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగా ధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ స్నాతకోత్స వం విజయవంతంగా ముగిసింది.

## టూ వీలర్ ఆటో కన్సల్టెన్సీ యూనియన్‌కు నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా పిట్ల యాదగిరి**
**- ఫ్రెండ్‌షిప్ డే వేడుకలతో విజయోత్సవం**

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**



సిద్దిపేట టూ వీలర్ ఆటో కన్సల్టెన్సీ యూనియన్ (రిజిస్ట్రేషన్ నెం. 4) రెండో విడత ఎన్నికలు ఆదివారం ఉత్సాహ భరితంగా జరిగాయి. సభ్యుల ఏక గ్రీవ మద్దతుతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షు డిగా పిట్ల యాదగిరి, ఉపాధ్యక్షులుగా సయ్యద్ జహీర్, నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా కూరెల్లి జస్వంత్ రెడ్డి, కోశాధికారిగా రామేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా కురుమ రవికాంత్ ఎన్ని కయ్యారు. సలహాదారులుగా కిషన్ రెడ్డి, నరేష్, కృష్ణ, వంగ విజయ్ బాధ్య తలు స్వీకరించారు.
ఎన్నికల అనంతరం నూతన కార్య వర్గాన్ని సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తె లుపుకున్నారు. యూనియన్ సభ్యుల మధ్య నెలకొన్న ఐక్యత, సోదరభావం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలి చింది.ఈ సందర్భంగా నూతన అధ్య క్షుడు పిట్ల యాదగిరి మాట్లాడుతూ, సభ్యుల హక్కుల పరిరక్షణ,సంక్షేమం, సమస్యల పరిష్కారం, యూనియన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచే స్తామని తెలిపారు. సభ్యులందరి సహ కారంతో సంస్థను ఆదర్శవంతమైన సంఘంగా తీర్చిదిద్దేందుకు కృషి చే స్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో యూనియన్ సభ్యులు, నూతన కార్యవర్గం, సీనియర్ సభ్యులు, శ్రే యోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బోడిషెట్ పల్లి సర్పంచ్, వార్డు సభ్యులు

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ .**
**ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై BRS పార్టీకి చెందిన 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు వెల్లడి.**
**గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి.**
**మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి .**

**సంగారెడ్డి వుదయం**



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లాలో ముఖ్యంగా ఆందోల్ నియోజ కవర్గం లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన BRS పార్టీకి చెందిన బోడిషెట్ పల్లి సర్పంచ్ పి. మల్లేశ్వరి సంగన్న, వార్డు సభ్యులు అనంత శ్యామమ్మ, అనంతలక్ష్మి, శ్రీకాంత్ గార్ల ముఖ్య అనుచరులు, కార్యకర్తలు యాదుల్ల షబానా, డా. సుల్తాన్ లతో పాటు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి మంత్రి స్వాగతించారు. ప్రజా ప్రభు త్వం ఏర్పాటు అయిన అనంతరం రా ష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి ఎంతో ప్రా ధాన్యత ఇస్తున్నామన్నారు. గ్రామాలలో మహిళా సాధికారత, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, మంచినీటి సరఫరా, ఉపాధి అవకాశాల పెంపుకు కృషి చేస్తున్నామని మంత్రి దామోదర్ నరసింహ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, జైనుద్దీ న్ లు పాల్గొన్నారు.

## మిత్రుడు ప్రజా దర్బార్ రిపోర్టర్ గడ్డం కరుణాకర్ మాతృ మూర్తి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు

**టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కరిమిళ్ల దుర్గారావు**

**పర్వతగిరి జూలై 31 ( వుదయం ప్రతినిధి):**



పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మిత్రుడు ప్రజా దర్బార్ రిపోర్టర్ గడ్డం కరుణాకర్ మాతృ మూర్తి కీ. శే.గడ్డం వినోద అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహన్ని
టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపా ధ్యక్షులు కరిమిళ్ల దుర్గారావు వుదయం ప్రతినిధి
సందర్శించి మృతదేహంపై పూలమా లవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో మాసాని యాకుబ్ , నరకుడు రవీందర్ , జంగిలి బాబు , చిన్నపాక శ్రీకాంత్ , బోట్ల వెంకన్న, బోట్ల చిన్న వెంకన్న, కత్తుల ఐలయ్య , మాసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వర ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**దేవస్థానం డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య**

**మహాదేవపూర్ ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి):**



2027 గోదావరి పుష్కరాల నాటికి కా ళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసు కురావాలని అధికారులను సంబంధిత కాంట్రాక్టర్‌ను కోరినట్లు కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.2027 గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు కాళేశ్వరం క్షేత్రాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున, అప్పటికి ఆలయ పరిసరాల్లో చేపడు తున్న అన్ని అభివృద్ధి పనులు పూర్తై భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.పనుల అమలులో నిర్లక్ష్యా నికి తావివ్వకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు. భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రా క్టర్‌కు స్పష్టం చేసినట్లు ప్రకటనలో వెల్ల డించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ పోతన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**వరంగల్, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి) :**

లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ పోతన 19వ ఇన్‌స్టాలేషన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ డా. కె. చంద్రశేఖర్ ఆర్య, విశిష్ట అతిథులుగా లయన్ పొట్లపల్లి శ్రీనివాస్ రావు, లయన్ ముచ్చ రాజిరెడ్డి, లయన్ డా. కె. సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఇన్‌స్టాలేషన్ అధికారులుగా లయన్ రేవూరి రమణ రెడ్డి, లయన్ పబ్బ చంద్ర మోహన్ వ్యవహరించారు.ఈ సందర్భం గా 2026-27 సంవత్సరానికిగానూ నూతన అధ్యక్షుడిగా లయన్ సింగారం శ్రీకర్, కార్యదర్శిగా లయన్ కె.సి. రాజు, ఖజానాదారుగా లయన్ వీరితో పాటు మరో ఆరుగురు నూతన సభ్యులు క్లబ్‌లో చేరారు.కార్యక్రమ కమిటీ చైర్మన్ లయన్ అడెపు రవీందర్, కోచైర్మన్ లయన్ పోరండ్ల రత్నాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో నూతన అధ్యక్షుడు లయన్ సింగారం శ్రీకర్ మాట్లాడుతూ..రాబోయే ఏడాది కాలంలో పేద ప్రజలకు ఉపయో గపడే సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో క్లబ్ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.





## సొంత ఇంటి కలను సాకారం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మహాదేవపూర్ ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి):**

ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని బెగ్లూరు గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య ఉపసర్పంచ్ చల్లూరి సదానంద చారి అన్నారు మహ దేవపూర్ మండలం బెగ్లూరు గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన మంద సరిత లచ్చులు కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా లబ్ధిదారులకు మంజూరు పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసిసి ప్రధాన కా ర్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాలతో గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అన్నారు ప్రతి పేద కుటుం బానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు కొయ్యల దేవమని, చల్ల తిరుపతి, గట్టు స్వామి లబ్ధిదారులు,పాల్గొన్నారు.

## పక్కా స్కెచ్.. పగలే పసిడి కట్!



**అరగిద్దలో తాళం వేసిన ఇంట్లోనే కన్నం.. 7 తులాల బంగారం, ₹2 లక్షల నగదు మాయం**
**నిమిషాల వ్యవధిలోనే దోపిడీ.. జోగులాంబ గద్వాల జిల్లాలో చోరుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఘటన**

**గట్టు ఆగస్టు 02 (వుదయం బ్యూరో)**

తాళం పడింది కదా అని నిశ్చింతగా ఉన్న యజమానుల ఆశలపై దొంగలు నీళ్లు చల్లారు. రెప్పపాటు సమయాన్ని అదనుగా చేసుకొని కంటికి రెప్పలా దాచుకున్న కష్టాన్ని దోచుకెళ్లారు. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అరగిద్ద గ్రామంలో వెలుగు చూసిన భారీ చోరీ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.
క్షణాల్లో బీరువా ఖాళీ! గ్రామానికి చెందిన బాధిత కుటుంబం ఇంటికి తాళం వేసి పనిమీద బయటకు వెళ్లిన కొద్దిసేపటికే దుండగులు రెక్కి నిర్వహిం చారు. ఇల్లు ఖాళీగా ఉందని నిర్ధారించు కున్నాక.. పక్కా ప్రణాళికతో దాడులకు తెగబడ్డారు. ప్రధాన ద్వారాన్ని ధ్వంసం చేసి లోపలికి చొరబడిన చోరులు, బీరువాను పగలగొట్టి అందులోని 7 తులాల పసిడి ఆభరణాలు, ₹2 లక్షల నగదును క్షణాల వ్యవధిలో గుల్ల చేసి అక్కడి నుంచి పరారయ్యారు. బాధితులు ఇంటికి తిరిగి వచ్చేసరికి తలుపులు ధ్వంసమై ఉండటం, లోపల వస్తువులు చిందరవందరగా పడి ఉండటం చూసి విస్తుపోయారు. బీరు వాలోని బంగారం, రొక్కం మాయమ వ్వడంతో లబోదిబో మంటూ వెంటనే గట్టు పోలీసులను ఆశ్రయించారు.
రంగంలోకి క్లూస్ టీమ్.. సవాలుగా తీసుకున్న పోలీసులు
సమాచారం అందుకున్న వెంటనే గట్టు పోలీసులు హుటాహుటిన ఘటనా స్థ లానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరించారు. "బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశాం. ఇది స్థానిక దొంగల పనా లేక పాత నేరస్థుల హస్తం ఉందా అనే కోణంలో విచారిస్తున్నాం. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం.. నింది తులను త్వరలోనే పట్టుకొని సొత్తును రికవరీ చేస్తాం. —— పోలీసు అధికా రులు
పట్టపగలే చోరులు హల్‌చల్ చేసి రూ .లక్షల సొత్తుతో జారుకోవడంతో అర గిద్ద గ్రామస్థులు భయాందోళనలకు గురవుతు న్నారు. రాత్రి వేళల్లో పోలీసు గస్తీ (పెట్రోలింగ్) పెంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాజశేఖర్**
**. ప్రధాన కార్యదర్శిగా సుంకరి ఓంకార్**

**పెద్దవంగర, ఆగస్టు 2 (వుదయం ప్రతినిధి):**

పెద్దవంగర ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షు డిగా దుర్సోజు రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రంగు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి ఓంకార్, ఉపాధ్యక్షుడిగా చట్టు యాకన్న, కోశాధి కారిగా బారీ విక్రమ్, కార్యదర్శులుగా జాటోత్ దామోదర్, జాటోత్ సుధాకర్, ఓరిగంటి సైదులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శు లు రాజశేఖర్, ఓంకార్ మాట్లాడుతూ అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు కాల యాపన చేయకుండా వెంటనే అక్రిడి టేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టు లకు ప్రభుత్వం స్థలం తో పాటుగా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాల న్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన విలువల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. యువ జర్నలిస్టులకు అవసర మైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, సభ్యులందరినీ కలుపుకొని ప్రెస్ క్లబ్ ను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందించడం, జర్నలిస్టుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారా నికి కృషి చేయడం, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన కార్య క్రమాలను నిర్వహించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## విద్యార్థుల సర్టిఫికెట్స్ ఆపే అధికారం లేదు

**సర్టిఫికెట్స్ వెంటనే ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం హర్షణీయం**
**పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు**

**పర్వతగిరి , ఆగస్టు 2 ( వుదయం ప్రతినిధి ):**



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేదనే కారణంతో కాలేజీల యాజమాన్యం విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఉండడం చట్ట వ్యతిరేక చర్య అని వెంటనే సర్టిఫికెట్లు ఇచ్చేయా లని ప్రైవేటు కళాశాల యాజమాన్యాన్ని హైకోర్టు ఆదేశించడం పట్ల పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థు లకు ప్రైవేటు విద్యా సంస్థల యాజమా న్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వనందున విద్యా ర్థులు , వారి తల్లిదండ్రులు పడుతున్న బాధలు వర్ణనాతీతమన్నారు. హైకోర్టు ఆదేశాలను పాటించి రాష్ట్రంలోని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభు త్వం ఎన్నికల ముందు విద్యార్థులకు చేసిన వాగ్దానాలను అమలు పరచ కపోవడం దారుణమన్నారు. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయనందున లక్షలాదిమంది విద్యార్థు లు ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకా శాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వము పెండింగ్లో పెట్టిన వేలాది కోట్ల రూపాయల ఇతర బకాయిలను చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చె ల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రైవేట్ విద్యాసంస్థలకు అందాల్సిన వేలాది కోట్ల రూపాయల ఫీజు రియం బర్స్మెంట్ బకాయిలను ఏ మాత్రం కాలయాపన చేయకుండా వెంటనే చెల్లించాలని, విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థుల, తల్లిదండ్రుల ఆం దోళనలను, పోరాటాలను ఎదుర్కోవా ల్సి వస్తుందని హెచ్చరించారు.

## 74 ఏళ్ల చరిత్ర కలిగిన పాఠశాల భవనం కూల్చివేత



**మునగాల,**
**ఆగస్టు 01 (వుదయం):-**

మునగాల మండలం కలకోవ గ్రామంలో 1952లో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో శనివారం కూల్చివేత చేపట్టారు. గత 74 ఏళ్లుగా ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఈ పాత పాఠశాల భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రమాదకరంగా మారింది.పాఠశాల భవనాన్ని కూల్చివేయడానికి గత సంవత్సరం కాలంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పనస రవీన్ విజయ్ ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నాలకు ఎట్టకేలకు అనుమతి లభించడంతో కూల్చివేత పనులు చేపట్టారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పనస రవీన్ విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, ఏఈ వసంత, గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, ఉప సర్పంచ్ అమరగాని వీరభద్రం, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వరి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పనస విజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు పనస శంకర్, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్,తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాల సాధనకు ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలి

**మునగాల,**
**ఆగస్టు 01 (వుదయం):**



మునగాల మండలంలోని కలకోవ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు అమరులైన అమరవీరుల వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, అమరవీరుల ఆదర్శాలు, ఆశయాలను భావితరాలకు చాటి చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సీమ గురవయ్య నుంచి మండవ కోటయ్య వరకు ఎందరో అమరవీరులు ఎర్రజెండా నాయకత్వంలో పేద ప్రజల హక్కుల కోసం పోరాడారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా కేశబోయిన ముత్తయ్య కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. భూమి, భుక్తి, పేదల విముక్తి కోసం జమీందారులు, జాగీర్దారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తొలి అమరుడిగా సీమ గురవయ్య చరిత్రలో నిలిచారని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఈ ప్రాంతానికి చెందిన 36 మంది అమరులయ్యారని, వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ కలకోవ గ్రామ ప్రజలు గత 75 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా గ్రామంలో నీతి, నిజాయితీతో ప్రజాసేవ కొనసాగించాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు ప్రజావ్యతిరేక శక్తులను ఎదుర్కొన్న చరిత్ర కలకోవ గ్రామానిదని పేర్కొన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని భంగపరిచే చర్యలను ప్రజలు అప్రమత్తంగా గమనించాలని, ప్రజల కోసం పనిచేసేవారిని, సమస్యలు సృష్టించేవారిని గుర్తించే బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న కొన్ని అక్రమాలు, రైతుల సమస్యలు, గ్రామ పాలనకు సంబంధించిన అంశాలపై కూడా ఆయన విమర్శలు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలు, అభివృద్ధి పరిరక్షణకు అధికారులు, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చలకూరి స్వరాజ్యం, మండల నాయకులు చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకన్న, మండల కమిటీ సభ్యులు బ్రహ్మం, కృష్ణారెడ్డి, జగన్నాధపురం శాఖ కార్యదర్శి సైదులు, ముకుందాపురం శాఖ కార్యదర్శి నాగరాజు, కలకోవ సీపీఎం గ్రామశాఖ కన్వీనర్ సురభి వెంకటనారాయణ, శాఖ కార్యదర్శులు కుంభజడ వెంకట కోటమ్మ, కాసాని ముత్తయ్య, పడిసిరి నరసింహారావు, మండవ శ్రీను, వార్డు సభ్యులు చిర్రా వెంకన్న, తిప్పని నవ్య, మండవ చంద్రమ్మ, మామిడి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్ లో 93.90 శాతంతో కోదాడ నియోజకవర్గంలో తొలి స్థానం...

**కాంగ్రెస్ శ్రేణులకు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అభినందనలు**

**అనంతగిరి,**
**ఆగస్టు 2 వుదయం**



కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 93.90 శాతం డిజిటైజేషన్ పూర్తి చేసి అనంతగిరి మండలం మొదటి స్థానంలో నిలవడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఘనత సాధించడంలో కృషి చేసిన అన్ని గ్రామాల బీఎల్ఏలు, బూత్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.అందరి సమష్టి కృషి, సమన్వయం, అంకితభావం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు.ఇదే స్ఫూర్తితో మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేసి, అనంతగిరి మండలాన్ని ఆదర్శ మండలంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి బీఎల్ఏ, బూత్ ఏజెంట్, గ్రామ నాయకత్వం చూపిన బాధ్యతాయుతమైన సేవలు అభినందనీయమని ముస్కు శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసిన బీఎల్ఓలకు ఘన సన్మానం



**మునగాల,**
**ఆగస్టు 02 (వుదయం):-**

మునగాల గ్రామ పరిధిలో ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవల్ అధికారులను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. మండల సీనియర్ నాయకులు ఉప్పల జానకిరెడ్డి ఆధ్వర్యంలో మునగాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీఎల్ఓలుగా సేవలందించిన మహిళా అధికారులను తెలుగు సంప్రదాయ పద్ధతిలో చీర-సారె అందించి సత్కరించారు. ఓటర్ల వివరాల సవరణ, నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసినందుకు బీఎల్ఓలను నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఈదారవు, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, నల్లపాటి శ్రీనివాస్, వార్డు సభ్యులు మనుపాటి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, బూత్ లెవల్ ఏజెంట్ జి. సతీష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా, కార్మిక, కర్షక సమస్యలపై ఏఐటియుసి సమరశీల పోరాటాలు




**ఆగస్టు 02;**
**వుదయం ప్రతినిధి**

ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎదుర్కొనే ప్రతి సమస్యపై ఏఐటియుసి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు అన్నారు. ఏఐటీయూసీ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ఆదివారం స్థానిక ధర్మ బిక్షం భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటియుసి సూర్యాపేట మూడవ జిల్లా మహాసభలు ఉత్సాహవంతంగా జరిగాయని 5100 సభ్యత్వాలు పూర్తి చేసుకోగా 350 మంది ప్రతినిధులతో సభ విజయవంతంగా ముగిసిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికై ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యంగా రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ లిమిటేషన్ ఎత్తివేసి అందరికీ వర్తించేలా చూడాలన్నారు. చిన్న పెద్ద పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అలాగే చివ్వెంల మండలం రావుస్ ఫార్మా కంపెనీలో నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఈ విషయమై లేబర్ కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఎల్నీఓ ప్రభావంతో వర్షాభావ పరిస్థితి నెలకొన్నందున తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రాజెక్టుల్లో ఉన్న నీటితో చెరువులను నింపాలన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు 2500 లు, ఆటో కార్మికులకు నెలకు పదిహేను వేల జీవనభృతి అమలు చేయాలన్నారు.ప్రస్తుతం సూర్యాపేట రైలు మార్గం ప్రజలకు కలగానే మిగిలిందని బుల్లెట్ ట్రైన్ విషయంలో అలైన్మెంట్ మార్చడం సరికాదని మొదట అనుకున్న ప్రకారంగా నార్కెట్పల్లి నకిరేకల్ సూర్యాపేట మీదుగా అమరావతి అలైన్మెంట్ను పునరుద్ధరించాలని అన్నారు. ఈ బుల్లెట్ ట్రైన్ రాకతో సూర్యాపేట ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇవే కాకుండా ఇంకా అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రతినిధులందరి ఆమోదం మేరకు 35 మందితో ఏఐటియుసి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. 15 మంది కార్యవర్గ సభ్యులు, 9 మంది ఆఫీస్ బేరర్స్ తో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు సమక్షంలో కమిటీ వేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల శ్రీనివాస్ రావు, గౌరవ అధ్యక్షులుగా దంతాల రాంబాబు, అధ్యక్షులుగా జడ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోతు రాజారాం, ఉపాధ్యక్షులుగా శ్యాంసుందర్, నకిరకంటి కవిత, ఆర్గనైజర్ గా ఎస్కే లతీఫ్, సహాయ కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా రాఘవరెడ్డి, గౌరవ సలహాదారులుగా చామల అశోక్ పోతురాజు సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజారాం, సుధాకర్ రెడ్డి, గౌరవ సలహాదారు చామల అశోక్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా సంబంధాల అధికారి



**- రికార్డు అసిస్టెంట్ యాదయ్య ఘన వీడ్కోలు**

**నల్గొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 2:**

నల్గొండ పట్టణ కేంద్రంలో జిల్లా ప్రజా సంబంధాల అధికారి కార్యాలయంలో 31 సంవత్సరాల పాటు రికార్డు అసిస్టెంట్‌గా సేవలందించిన యాదన్న పదవీ విరమణ సందర్భంగా ఆదివారం అక్షర గార్డెన్ లో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా సంబంధాల అధికారి వెంకటేశ్వర్లు హాజరై యాదన్న అందించిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ శాఖలో మూడు దశాబ్దాలకు పైగా నిబద్ధతతో పనిచేసి కార్యాలయానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు శాటిలైట్, ప్రింట్ & ఎలక్ట్రానిక్, జర్నలిస్టు మిత్రులు యాదన్నను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు జీవితం సుఖశాంతులతో సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రక్తసంబందులు స్నేహితులు జర్నలిస్టులు, పాల్గొని యాదన్నకు భావోద్వేగ వీడ్కోలు పలికారు

## భక్తిశ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పణ



**- జాంబవంతుడి గుట్టపై ఘనంగా బోనాల మహోత్సవం**
**- అమ్మవారికి చీర, జాకెట్ సమర్పించిన శివనాగ స్వామి**

**చర్ల,**
**ఆగస్టు 2:(వుదయం ప్రతినిధి)**

లక్ష్మి కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని జాంబవంతుడి గుట్టలపై కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు పూనెం చంటి, మడకం దేవా, పెద్దలు మడకం చందు, తోలెం మల్లయ్య ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మహోత్సవానికి శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం చిన్న అరుణాచలం వ్యవస్థాపకులు శివనాగ స్వామి ముఖ్య అతిథిగా హాజరై, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి చీర, జాకెట్‌ను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా శివనాగ స్వామి మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో గ్రామదేవతలను ఆరాధించే ప్రధాన పండుగ బోనాల పండుగ అని అన్నారు. గ్రామ సుభిక్షం, ప్రజల సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాల కోసం మహిళలు కొత్త కుండలో వండిన అన్నం, పప్పు, బెల్లం, పాలతో చేసిన పులగాన్ని నైవేద్యంగా సమర్పిస్తూ "చల్లగా చూడు తల్లి" అంటూ భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం ఆనవాయితీ అని తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, పెద్దలు, చిన్నారులు పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందారు.

## నల్గొండలో తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ ఘనంగా ముగిసింది




**నల్గొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 2**

నల్గొండ పట్టణ కేంద్రంలో తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మరియు విన్నర్స్ వరల్డ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నల్గొండ లో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ టెస్ట్‌ను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి మాస్టర్ ఎ. ప్రవీణ్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్స్ మాస్టర్ విష్ణు మాస్టర్ శ్రీహరి గారు, మాస్టర్ హరీష్ మాస్టర్ వసీం పర్యవేక్షించారు.ముఖ్య అతిథిగా పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎ.రవి కుమార్ , డా.కడిమి లావణ్య హరినాథ్ గారు మరియు బేగ్ సర్ గారు పల్గించారు. వివిధ బెల్ట్‌లకు చెందిన *150 కి పైగా విద్యార్థులు పాల్గొని తదుపరి స్థాయి బెల్ట్‌కు ప్రమోట్ అయ్యారు. విద్యార్థులను *పూంసే, క్యోరుగి, బేసిక్ బ్లాక్స్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్*లలో పరీక్షించారు. అందరు విద్యార్థులు అత్యుత్తమ క్రమశిక్షణ, అంకితభావం ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎగ్జామినర్లు విద్యార్థుల ప్రదర్శనను అభినందించి, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం కావాలని సూచించారూ ఈ కార్యక్రమాన్ని *మాస్టర్ మహ్మద్ యూనుస్ కమాల్, మాస్టర్ నసీరుద్దీన్, రణధీర్, రేష్మ మరియు విన్నర్స్ వరల్డ్ తైక్వాండో అకాడమీ సీనియర్ ప్లేయర్స్ నిర్వహించారునల్గొండ జిల్లా తైక్వాండో అసోసియేషన్ సహకారంతో *CBSE నేషనల్ గేమ్స్, SGFI పోటీలు,తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఛాంపియన్‌షిప్*లకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నాము. *జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పతకాలు సాధించి నల్గొండ జిల్లాకు కీర్తి తీసుకురావడమే లక్ష్యంప్రమోట్ అయిన విద్యార్థులందరికీ నిర్వాహకులు అభినందనలు తెలిపారు

# మధిరలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**మధిర,**
**ఆగస్టు 2, వుదయం ప్రతినిధి:**

మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను మెయిన్ రోడ్ లోని వినాయక దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మధిర వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం స్నేహబంధం యొక్క గొప్పతనాన్ని గుర్తు చేస్తూ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలుతెలియజేసుకున్నారు.ఈ హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ, మధిర సేవాసమితి గత 25 సంవత్సరాలుగా సమాజ సేవలో ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.సేవాకార్యక్రమాలతో పాటు స్నేహితుల దినోత్సవాన్ని కూడా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.మధిర సేవాసమితి ప్రధాన కార్యదర్శి ముమ్మా రామకృష్ణ మాట్లాడుతూ పల్లపోతు ప్రసాదరావు నాయకత్వంలో మధిర సేవాసమితి నిరంతరం ప్రజాసేవలో ముందుంటోందన్నారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా అలసట లేకుండా సేవ చేయడం పల్ల పోతు జీవితంలో అన్ని బంధాలకంటే స్నేహబంధమే గొప్పదని, కష్టసుఖాల్లో అండగా నిలిచేది నిజమైన స్నేహితుడేనని అన్నారు.మధిర సేవాసమితి కోశాధికారి లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ,మధిర సేవాసమితి సభ్యుల మధ్య ఉన్న ఐక్యతే సమితి బలమన్నారు.అన్ని వర్గాల ప్రజలతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, స్నేహబంధం ప్రేమ,విశ్వాసం, పరస్పర సహకారానికి ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు పల్ల పోతు ప్రసాదరావు,జంగానరసింహారెడ్డియర్రా లక్ష్మణరావు,వందనపు శ్రీనివాసరావు, కస్తాల సతీష్ గాలి ప్రసాద్,షేక్ జహంగీర్, నకిరికంటి గోవిందు,లింగాల శ్రీనివాస్, చల్లా సత్యనారాయణ, గాలి ప్రసాద్,ఎస్కే సైదా,వేముల నవీన్ కుమార్, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, ఎస్.కె ఖాదర్,చెడే రామ కోటేశ్వరరావు,వనపర్తి కళావతి, కౌన్సిలర్ వెంకట్రావు,కోమటిడి శ్రీనివాసరావు,వట్టే సైదులు,ఇన్ స్టైల్ రాము,నంబూరు మురళి, దాచేపల్లి రాము,వనపర్తి గురునాథం తదితరులు పాల్గొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకొని స్వీట్స్

# మాలలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు**

**నల్గొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 2**

నల్గొండ జిల్లా జాతీయ మాలమహానాడు ఆధ్వర్యములో ఈనెల 8న నల్లగొండలోని గడియారం సెంటర్ వద్ద చేపట్టే మహా ధర్నా కు మాలలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చందనపల్లి గ్రామంలో మహాధర్నకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పుట్టిన నాటి నుంచి నేటి వరకు పార్టీకి వెన్ను దండుగా ఉంటూ కాంగ్రెస్ ను భుజాల మీద మోస్తూన్నా మాలలను రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను ఆశాస్త్రీయంగా వర్గీకరించి మాలలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న వర్గీకరణను రద్దు చేసి రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. మాలలంతా సంఘటితమై ఎస్సీ వర్గీకరణ రద్దు చేసే అంతవరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల 8న నిర్వహించే మాలల మహాదారులకు జిల్లా నలుమూలల నుంచి మాలలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ ప్రోగ్రాం ఇన్చార్జి కూన యాదయ్య, పట్టేటి రవి, గంగుల యాదయ్య, సంద నాగరాజు, నీరుడు నాగయ్య, వల్కి నితిన్, సంద సాయి,శివ, సామ ఇస్సాకు, తెలగమల్ల గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ అమరుల విగ్రహాల కమిటీ ఎన్నిక

**గౌరవ అధ్యక్షులుగా కేశబోయిన శంకర్ ముదిరాజ్**
**అధ్యక్షులు నల్ల సోమ మల్లన్న**

**నల్గొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 2**

నల్గొండ జిల్లా ముదిరాజ్ అమరుల విగ్రహాల కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీకి సోమ మల్లన్న గౌరవ అధ్యక్షులుగా కేశబోయిన శంకర్ ముదిరాజ్ అసోసియేట్ అధ్యక్షుడిగా లోకన బోయిన రమణ ముదిరాజ్ కోశాధికారిగా చింతకాయల పుల్లయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షులుగా చాగంటి రాములు, బైరబోయిన బిక్షం, బరిగల సుదర్శన్, గుడిసె సత్తయ్య, ఆచార్య శివ, తోటరాజు, ఎన్నికైనారు, ఎన్నికలు కోల సైదులు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగినది. నల్లగొండలో కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాన్ని పెట్టాలని

## మధిర లో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు

**మధిర,**
**ఆగస్ట్ 02, వుదయం ప్రతినిధి:**

ఆదివారం నాడు మధిర లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు,బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. మధిర పట్టణం లోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన బీ.ఆర్. యస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు మనవడు పావన్ శివచంద్ర పంచకట్టు వేడుకలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలసి పాల్గొని పావన్ శివచంద్ర ఇటీవల తన మాతృమూర్తిని కోల్పోయిన మాజీ వార్డు కౌన్సిలర్ ధీరావత్ మాధవి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పరామర్శించారు కార్యక్రమాల్లో పార్టీ నాయకులు బిక్కి కృష్ణప్రసాద్, రావూరి శ్రీనివాసరరావు,పల్లపోతుల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, యన్నంశెట్టి అప్పారావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరరావు సహా పలువురు బీ.ఆర్. యస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కోసం పోరాడితే.. కర్రలతో దాడి!



- మునగాలలో గడ్డం వెంకన్న (ఎర్రబెల్లి)పై హత్యాయత్నం ఆరోపణలు.. తలకు తీవ్ర గాయాలు

మునగాల, ఆగస్టు 02 (వుదయం):

మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం గడ్డం వెంకన్న అలియాస్ ఎర్రబెల్లిపై జరిగిన దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గణపవరం రోడ్డు సమీపంలో నడిరోడ్డుపై కాపుకాసి బొంగు కర్రతో వెంకన్నపై దాడి చేసినట్లు వెంకన్నకుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ దాడిలో ఆయన తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో 108 వాహనంలో కోదాడకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం అర్ధరాత్రి సూర్యాపేటకు తరలించినట్లు తెలిపారు.గణపవరం రోడ్డులో ఆర్అండ్‌బీ రోడ్డు వెంట ఉన్న లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు వ్యతిరేకంగా వెంకన్న ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆ భూమిలో ఎర్రజెండాలు పాతి పేదలకు పంచాలని చేపట్టిన పోరాటంలో వెంకన్న కీలకంగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు వినియోగించాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణకు వెంకన్న ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.వెంకన్న ఫిర్యాదుపై స్పందించిన ఆర్డీవో ప్రభుత్వ భూమి చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి చెట్ల పెంపకం చేపట్టాలని మునగాల తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఆ ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా ఉపాధి హామీ కూలీలతో 300కు పైగా గుంతలు తవ్వించి చెట్లు నాటే కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది చేపట్టినట్లు తెలిపారు. దీంతో భూమి ఆక్రమణకు అడ్డుగా నిలిచిన వెంకన్నపై కక్ష పెంచుకుని దాడికి పాల్పడ్డారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి.ఈ ఘటనకు పాల బిందెల సుశాంత్ పాల్పడ్డాడని వెంకన్న కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే వెంకన్న తన తల్లిపై అసభ్యకరమైన పదజాలం ఉపయోగించాడనే కారణంతోనే దాడి చేశాడని సుశాంత్ వర్గం చెబుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, నడిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సుశాంత్ మతిస్థిమితం సరిగా లేదని పోలీసులు పేర్కొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యపరమైన నిర్ధారణ లేకుండా కేసు నమోదు పత్రాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎలా సాధ్యమని వారు ప్రశ్నించారు. దాడికి అసలు కారణం ఏమిటి? ప్రభుత్వ భూమి వివాదమే దాడికి దారితీసిందా? ఘటన వెనుక మరెవరైనా ఉన్నారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని వెంకన్న కుటుంబ సభ్యులు మునగాల ఎస్సై సంజీవరెడ్డిని కోరారు. దర్యాప్తు నిష్పక్షపాతంగా జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే జిల్లా స్థాయి అధికారులను ఆశ్రయించి న్యాయం కోసం పోరాడతామని వారు తెలిపారు.

# రాజమౌళి చేతులమీదుగా డాక్టరేట్ పట్టా



చిలుకూరు

ఆగస్టు 02:( వుదయం )

మండలం లోని బేతవోలు గ్రామానికి చెందిన యువ అధ్యాపకుడు డా:యన్నం భరత్ భూషణ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. బేతవోలు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త వాసవి కిరాణం ప్రొప్రైటర్ శ్రీ యన్నం సింహయ్య,శ్రీమతి వరలక్ష్మి దంపతుల కుమారుడు డా: యన్నం భరత్ భూషణ్ నేడు గీతం (గీతం ) విశ్వవిద్యాలయం నిర్వహించిన స్నాతకోత్సవంలో (కన్వకేషన్ ) పీహెచ్.డి లో ఒరిజినల్ డిగ్రీని అందుకున్నారు. కాన్వొకేషన్ ముఖ్య అతిథి ప్రపంచ ప్రఖ్యాత సినీ దర్శకులు శ్రీ ఎస్.ఎస్. రాజమౌళి గారి చేతుల మీదుగా గీతం విశ్వవిద్యాలయ అధ్యక్షులు శ్రీ ఎం. శ్రీభరత్ సమక్షంలో డాక్టరేట్ పట్టా అందుకోవడం జరిగింది. చిన్న గ్రామం నుంచి తన విద్యా ప్రస్థానాన్ని ప్రారంభించిన డా:భరత్ భూషణ్ ఎన్నో కష్టనష్టాలను అధిగమిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పట్టా సాధించడం ద్వారా గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలిచారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ఎంత కష్టమైన విజయం సాధించవచ్చు అని మరోసారి నిరూపించింది.ఈ సందర్భంగా డా. భరత్ భూషణ్ మాట్లాడుతూ,

ఈ విజయం నా తల్లిదండ్రులు, గురువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు నన్ను నమ్మి ప్రతి అడుగులో ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నానని అన్నారు.ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నన్ను ఈ స్థాయికి చేర్చింది వారి ఆశీస్సులు, ప్రోత్సాహమే. భవిష్యత్తులో విద్య, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తాను అని తెలిపారు.డా. భరత్ భూషణ్ డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లాకు, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# క్రషర్ వ్యతిరేక కమిటీ జేఏసీ (J.A.C) ఆధ్వర్యంలో



యదాద్రి భువనగిరి

నారగుట్టపై క్రషర్ ఏర్పాటు చేయొద్దు తుక్కాపురం గ్రామంలో నారాగుట్ట సమీపంలో 119&139 సర్వే నెంబర్లు నిర్వహిస్తున్నటువంటి R. K స్టోన్ ఇండస్ట్రీ కీ వ్యతిరేకంగా క్రషర్ వ్యతిరేక జేఏసీ(JAC )ఆధ్వర్యంలో నారగుట్ట పరిరక్షణ కొరకు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి JAC కన్వీనర్ పుట్ట వీరేష్ యాదవ్ గారు మాట్లాడుతూ ఆర్కె స్టోన్ ఇండస్ట్రీ క్రషర్ పర్మిషన్ ని వెనక్కి తీసుకోవాలని నారాగుట్ట పైన చిదురుగా ఉన్న ప్రదేశాన్ని ప్రభుత్వం కలెక్టర్ గారు నివాస గృహాలకు మరియు గురుకుల స్కూళ్లకు హాస్టల్ ప్రభుత్వ కాలేజీలకు ప్రభుత్వ ఆఫీసులకు అనుగుణంగా ఉన్న భూమిని క్రషర్కు పర్మిషన్లు ఇవ్వడం అనేది ఈ జిల్లాకు ఇక్కడున్న ప్రజలకు మోసం చేసేవారు అవుతారని జిల్లా కలెక్టర్ గారు జిల్లా అధికారులు నారగుట్టని సందర్శించండి ఒక్కసారి మేలుకోండి ఈ ప్రాంతాన్ని చూస్తే మీరే ఆశ్చర్యపోతారు ఇంత మంచి భూమిని క్రషర్ కి ఇవ్వటమేంది అనేది మీకే అవగాహన కలుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో JAC కోకన్వీనర్ పాక వెంకటేష్ యాదవ్ తుక్కాపూర్ సర్పంచ్ జనగాం పాండు నమాత్ పెల్లి సర్పంచ్ అతికం అరుణ లక్ష్మీనారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్ కో కన్వీనర్స్ జనగాం సత్తయ్య నల్ల మాస కుమార్ గౌడ్ ఆంజనేయులు పెద్దిటి కొండల్ రెడ్డి ఉప సర్పంచ్ రసాల లింగస్వామి యాదవ్ ఎలకొండ సుధాకర్ రెడ్డి జక్కుల ఉప్పలయ్య మాజీ ఉపసర్పంచ్ ముంత సతీష్ యాదవ్ రత్నపురం సురేందర్ గొర్ల నరేష్ యాదవ్ వల్లపు సతీష్ యాదవ్ ఏడుమేకల మహేష్ యాదవ్ ఎలాకొండ శేఖర్ రెడ్డి రత్నపురం శ్రీకాంత్ జనగాం మహేష్ గోపగాని గ మహేందర్ రాసాల సురేష్ సంపత్ పేరబోయిన దుర్గ యాదవ్ వల్లపు భాను ప్రసాద్ రాసాల శివ ఎదునూరి సాయి నల్లమాసు సాయిరామ్ ముంత రాజు మాకోలు బాలకృష్ణ రాచకొండ ఓం ప్రతీష్ పిట్టల తిరుమలేష్ గోపగాని సతీష్ 4గ్రామాల సర్పంచులు మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు మాజీ ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్లు నాలుగు గ్రామాల అన్ని పార్టీల నాయకులు ప్రజలు రైతులు యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని క్రషర్ ని పూర్తిగా రద్దు మరియు రాబోయే రోజుల్లో ఎటువంటి పర్మిషన్ ఇవ్వకుండా చర్చించడం జరిగింది.

# 700 సర్వే నెంబర్లు అర్హులందరికీ వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

యదాద్రి భువనగిరి

700 సర్వే నెంబర్లు అందరికీ ఇళ్ల స్థలాల లో ఇల్లు కట్టేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని వారందరికీ ఇల్లు కట్టిస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది. 700 సర్వే నెంబర్లు 2005లో పట్టాలి ఇచ్చి 21 సంవత్సరం అవుతున్న ఇళ్ల స్థలాలు చూపించకుండా ప్రభుత్వము అధికారులు కాలయాపన చేస్తున్నారు అనేకసార్లు అధికారులకు స్థానిక ఎమ్మెల్యే కు పలుమార్లు అనేక వినతి పత్రాలు ఇచ్చినాం. స్థానిక ఎమ్మెల్యే ఫోన్లో ఎమ్మార్వో తో మాట్లాడి ప్రభుత్వ స్థలాన్ని మొత్తం ఎంత ఉందో చూసి ఫినిషింగ్ చేయాలని వాటి అయ్యే ఖర్చులు ఎమ్మెల్యే కోటా కింద ఇస్తానని అధికారులతో మాట్లాడి హామీ ఇవ్వడం జరిగింది అయినా సర్వే చేసి హద్దులు మాత్రమే చేసినారు ఆ భూమిని చదును చేసి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది పది రోజులలో అర్హులైన వారందరికీ భూమిని చదును చేసి ప్లాట్లు ఇవ్వాలని లేని పక్షంలో మరొకసారి గుడిసెలు వేస్తామని 700 సర్వే నెంబర్ దగ్గర్నే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వంట వార్పు చేయడం జరిగింది. వచ్చిన చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ నాయకులు గంధమల మాతయ్య, వోల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్ కొత్త లక్ష్మయ్య, నరాల నరసింహ, దొడ్డి శంకర్, సత్తిబాబు, కొత్త లలిత, నార కళమ్మ, వరమ్మ, ఇక్కుర్తి కళావతి, రంగాపురం రేణుక, వసుంధర సుమతి, గౌసియా బేగం, అరిఫా బేగం, ఆడెపు మౌనిక, తులసి.

# వైరా నది కొత్త జలాలకు స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం



మధిర, ఆగస్టు 2, వుదయం ప్రతినిధి:

మధిర స్విమర్స్అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైరా నదికి కొత్త జలకళ (గోదావరి )జలాలు మధిర ఏరులో మొదటిసారిగా ప్రవహించటంతో ఘనంగా పూజ కార్యక్రమం జలాలకు హారతి కార్యక్రమం జరిగింది. స్విమ్మర్స్ అసోసియేషన్ లోని మిత్రులందరు కలిసి స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీరయ్య స్నేహం గురించి మంచి పాటతో ప్రపంచంలో స్నేహాన్ని మించింది ఏది లేదని వివరణ ఇచ్చారు.ఎరమల కోటారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి వాతావరణం పరిస్థితులు మనకు అనుకూలంగా లేవని దానికి కారణం వాతావరణ కాలుష్యం అని చెట్లను నరకటం చెట్లను పెంచకపోవడం వాతావరణాన్ని బ్యాలెన్స్ చేయలేకపోతుందని దానికి తగ్గట్టుగా మన వాళ్ళందరం వాతావరణ సమతుల్యత ను పాటించాలని కోరారు. స్నేహమనేది కుల మత ప్రాంతీయ రంగు గొప్ప పేద భావం లేకుండా రెండు హృదయాలను కలిపేది స్నేహం స్నేహమంటే ఒక నమ్మకం ఒక భరోసా నాకు ఎం జరిగినా నా దోస్త్ ఉన్నడులే అని ధైర్యంగా చెప్పుకోవడానికి నలుగురిని సంపాదించుకోమని పెద్దలు చెప్పారు.స్నేహం అద్భుతమైంది. నిజమైన మిత్రులకు మించిన ఆస్తి లేదు. స్నేహానికి ఎల్లలు లేవు. అది సరిహద్దుల్ని చెరిపేస్తుంది. వికాసానికి బాటలు వేస్తుంది.మంచి మిత్రుడు తోడుంటే ఆయుధం ధరించినంత ధైర్యం ఉంటుంది.జీవితమనే ఉద్యానవనంలో అందమైన పుష్పం స్నేహం మహంకాళి శ్రీ ని వా స రా వు , లిం గం ప ల్లి అప్పారావు మాట్లాడుతూ పై విషయాలు వివరించారు. చెరుకూరు కృష్ణారావు, జంగా శ్రీనివాస్ రెడ్డి, పల్లపోతుల ప్రసాద్,చల్లా సత్యనారాయణ,శీలం శ్రీ ని వా స రె డ్డి , కొ ల గా ని శ్రీనివాసరావు,గొల్లపల్లి శ్రీనివాస చారి, వెలివేలశ్రీధర్,జింకల కోటేశ్వరరావు, పిల్లి నరసింహారావు,గండూరి రాంబాబు, కటకం రాంబాబు, ఇన్ స్టైల్ రాము, ఆలా ప్రసాద్, కష్టాల సతీష్, వేముల నవీన్, కలర్స్ పాషా,ఏలూరు దుర్గాప్రసాద్, గుంటుపల్లి కిషోర్, మేకల ఉపేంద్ర, గద్దల కోటయ్య, వందనపు శ్రీనివాసరావు, మార్తా శ్రీనివాసరావు, సముద్రాల ఉపేందర్, ఎర్రమల సాంబశివారెడ్డి,గుర్రాల జనార్ధన్ రెడ్డి,ఒట్టే సైదులు,వాసంశెట్టి జనార్ధన్ రావు, జనగాం వెంకన్న లింగాల శ్రీనివాస్ లింగంపల్లి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బరిగెల వెంకయ్య సేవలు అమరం



- కొండాపురంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 3వ వర్ధంతి
- స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు

చండూరు, ఆగస్టు 02(వుదయం):

ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించి ప్రజల గుండెల్లో నిలిచిన అమరుడు కామ్రేడ్ బరిగెల వెంకయ్య సేవలు అమరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య కొనియాడారు. సిపిఐ కొండాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ బరిగెల వెంకయ్య 3వ వర్ధంతి వేడుకలను ఆదివారం కొండాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామలింగయ్య.. గ్రామంలోని అమరుని స్థూపం వద్ద పూలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బరిగెల వెంకయ్య ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ఎర్రజెండా ఆశయాల సాధన కోసం కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకన్న, మండల కార్యవర్గ సభ్యులు బరిగల వెంకటేష్, చెడుబుద్ధి ఉషయ్య, ఇరిగి సంజీవ, గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం నవీన్, ఉప సర్పంచ్ గడ్డం యాదయ్య పాల్గొని నివాళులర్పించారు. వారితో పాటు పార్టీ నాయకులు బోయపల్లి అంజయ్య, గోపయ్య, లక్ష్మయ్య, ఇరిగి ప్రవీణ్ మరియు అమరుని కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీనా నగర్లో వైభవంగా ఉప్పలమ్మ తల్లి బోనాలు



యదాద్రి భువనగిరి

ఈరోజు భువనగిరి పట్టణంలోని 28 వార్డులో ని మీనా నగర్ కాలనీలో బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బోనాల పండుగలో గడ్డ మీద బొడ్రాయి నుండి మీనా నగర్లోని పాత భారత్ టాకీస్ ఎదురుగా గల ఉప్పలమ్మ తల్లి గుడి వద్దకు బ్యాండు మేళాలు జ్ పోత రాజుల నృత్యాల మధ్య కాలనీ వాసులు పెద్ద ఎత్తున బోనాలను తీసుకువచ్చి అమ్మ వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, కౌన్సిలర్లు బుర్హానుద్దీన్, బింగి నరేష్, చల్లగురుగుల కృష్ణవేణి, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బీసుకుంట్ల సత్యనారాయణ, బీజేపీ మాజీ కౌన్సిలర్లు మాయ దశరథ, రత్నపురం బలరాం, సుర్వి శ్రీనివాస్, కాలనీ పెద్దలు యంపల్ల బుచ్చిరెడ్డి, బండారు బాలరాజు, ఎల్లేటి శివారెడ్డి, ఉప్పలమ్మ బోనాల ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా జీఎంకు ఐఎన్టీయూసీ నేతల ఘన స్వాగతం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు02 (వుదయం ప్రతినిధి)

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సి.హెచ్. వెంకటరమణను ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎంకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎం.డి. రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో నెలకొన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా జనరల్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు వివిధ విభాగాల్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

సింగరేణి సంస్థ చేపట్టే వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకతలో కొత్తగూడెం ఏరియాను ముందువరుసలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సత్తుపల్లి ప్రాంతానికి డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉద్యోగులను తిరిగి కొత్తగూడెం ఏరియాకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ మెరుగైన పారిశ్రామిక సంబంధాలు (ఐఆర్) కొనసాగించాలని, ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఐఎన్టీయూసీ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని రజాక్ తెలిపారు. ఇటీవల మణుగూరు డిప్‌సైడ్ కోల్ బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరుతూ జీఎం కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో భారీ సంఖ్యలో పాల్గొన్న ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, డీఎల్ఆర్ కార్మికులకు ఎం.డి. రజాక్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావు, సెంట్రల్ నాయకులు జీడుల రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, ఎం. కొమురయ్య, పోశం శ్రీనివాస్, భీముడు, బ్రాంచ్ కార్యదర్శి కాసర్ల సమ్మయ్య, మెంగని అశోక్, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, గోపు కుమారస్వామి, ఎం.డి. సత్తార్ పాషా, ఈ. మోహన్ రెడ్డి, కే. నటరాజ్, డి. శంకర్ బాబు, సిహెచ్. సాగర్, ఎం. మల్లికార్జునరావు, అసిస్టెంట్ సెక్రటరీలు భరత్, భాను కమల్, బొడ్డుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే నాయకులు జల్లి కిరణ్, లగ్గాల అజయ్, ఎం.డి. సవీర్, బొజ్జ వెంకటస్వామి, ఎస్.డి. యాకుబుద్దీన్, రాజశేఖర్, కలవల శ్రీనివాస్, వై. శంకర్రావు, సాయి ఓవర్‌మన్, దుర్గా సింగ్, కే. నాగేశ్వరరావు, ఎస్.కె. గులాం గౌస్, జయరాజ్, ఖాజా పాషా, నర్సింగం, సీతారాం, చందులాల్, కే.కుమార్, వల్లాల సాంబశివరావు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ సింగ్, రాజేంద్రప్రసాద్, సముద్రాల శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎం.డి. మజీద్, బత్తిని రాజశేఖర్, రంగినేని వెంకటేశ్వర్లు, వినోద్ భున్, భూక్య బాబు, బాలు, రమేష్ బాబు, ఉమర్, కిషోర్, అరవింద్, అశోక్, విజయ్ కుమార్, కే. నరసింహారావు, నజీర్, ఓదెలు, రవికాంత్, శ్రీకాంత్ శర్మ, నరేష్, వెంకటేశ్వరరావు, గౌస్, వాల్సన్, శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# తెలుకుంట్ల చంద్రశేఖర్‌కు 'వ్యాపార సేవా ప్రవీణ' పురస్కారం



- సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో వైభవంగా అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా స్వర్ణ ఘంటా కంకణంతో సత్కారం

చండూరు, ఆగస్టు02 (వుదయం):

నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చండూరు పట్టణానికి చెందిన తేలుకుంట్ల చంద్రశేఖర్‌ను ప్రముఖ సామాజిక, వ్యాపార పురస్కారం వరించింది. రుద్రాక్ష వైభవం పీఠం అనుబంధ సంస్థ అయిన లలిత కళా సమాఖ్య ఆధ్వర్యంలో, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఘనంగా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల ప్రముఖులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక, వ్యాపార రంగాలలో అందిస్తున్న అత్యుత్తమ సేవలకు గాను తేలుకుంట్ల చంద్రశేఖర్‌కు ‘వ్యాపార సేవా ప్రవీణ’ అవార్డును ప్రధానం చేశారు. సంస్థ ప్రతినిధులు ఆయనకు స్వర్ణ ఘంటా కంకణం తొడిగి, ప్రశంసా పత్రంతో శాలువాతో అత్యంత వైభవంగా సత్కరించారు.సత్కారం అనంతరం తేలుకుంట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తనకు ‘వ్యాపార సేవా ప్రవీణ’ పురస్కారంతో పాటు స్వర్ణ ఘంటా కంకణాన్ని బహుకరించి గౌరవించిన లలిత కళా సమాఖ్య సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పురస్కారం తనకు భవిష్యత్తులో మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాలు చేయడానికి ఎంతో ప్రోత్సాహాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. తన ఈ ప్రయాణంలో నిరంతరం సహకరిస్తున్న వ్యాపార రంగానికి చెందిన ప్రముఖులకు, రాజకీయ నాయకులకు, వివిధ సేవా సంస్థల ప్రతినిధులకు, మిత్రులకు, బంధువులకు మరియు శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు, ప్రముఖులు మరియు వివిధ రంగాల నాయకులు పాల్గొన్నారు.

# *పర్వతనేని వారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న



దమ్మపేట, ఆగస్ట్ 2,(వుదయం ప్రతినిధి ):

భద్రద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వర ప్రసాద్ రావు మాతృమూర్తి పర్వతనేని భూషణమ్మ స్వర్గస్థులవ్వగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా పోచమ్మ తల్లి కళ్యాణం



యదాద్రి భువనగిరి

ఈ రోజు భువనగిరి పట్టణం లోని స్థానిక బహర్ పేట్ పోచమ్మ తల్లి 25 వార్డులో రెండు రోజులపాటు అమ్మవారికి పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈరోజు ఉదయం నుండి భువనగిరి లో ఉన్న గ్రామ దేవతలకు బహర్పేట్ పోచమ్మ తల్లి దేవాలయం నుండి కోట మైసమ్మకు నల్లపోచమ్మకు పెద్దమ్మ తల్లికి సమర్పించి పోచమ్మ తల్లి దేవాలయంలో గత మూడు సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా భువనగిరి పట్టణ ప్రజలందరూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి కళ్యాణం ఒగ్గు మల్లేశం తన బృందంతో భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి కాలేరు శ్రీలత వినోద్ కుమార్ మాయ దశరథ రత్నాపురం బలరాం రత్నాపురం శ్రీశైలం పొత్తంశెట్టి మంజుల చల్లగురువుల కృష్ణవేణి పూల శ్రీనివాస్ గుప్తా పులిగిల్ల రామ్మోహన్ గుప్త అంజన్న కిరేకర్ శ్రీనివాస్ గంగిశెట్టి నాగరాజు కాలేరు లక్ష్మణ్ రావు బెండ ఆంజనేయులు నల్లవెల్లి శివ సుజిత్ సింగ్ లావణ్య భవాదీయ కాలేరు వినోద్ కుమార్

# డీఎల్ఆర్ ఔట్సోర్సింగ్ కార్మికుల ప్రధాన కార్యదర్శిగా హైట్ శివ



నియామకంపై సీఐటీయూ జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)

డీఎల్ఆర్ ఔట్సోర్సింగ్ కార్మికుల ప్రధాన కార్యదర్శిగా హైట్ శివ నియమితులయ్యారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన సీఐటీయూ జిల్లా నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం, బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. కార్మికులందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, వారి సమస్యలను సీఐటీయూ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు

# పేరుకే వైద్యశాల.. అత్యవసర వేళ తాళమే గతి!



ప్రమాద బాధితులకు అందని వైద్యం.. 108లో సూర్యాపేటకు తరలింపు

**మునగాల, ఆగస్టు 02 (వుదయం):**

మునగాల ప్రభుత్వ వైద్యశాల పేరుకే ఆసుపత్రిగా మిగిలిపోయిందా? అత్యవసర సమయంలో కూడా తలుపులు తెరుచుకోని పరిస్థితి నెలకొంటే ప్రజలకు ప్రభుత్వ వైద్యం ఎలా అందుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులను చికిత్స కోసం తీసుకురాగా ఆసుపత్రి ప్రధాన గేటుకే తాళం వేసి ఉండటంతో బాధితులు, వారి స్నేహితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.మునగాల మండలం గణపవరం గ్రామ శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే వారి స్నేహితులు మరో ద్విచక్ర వాహనంపై గాయపడిన వారిని మునగాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అయితే ఆసుపత్రి గేటుకు తాళం వేసి ఉండటంతో అక్కడికి వచ్చిన వారు నివ్వెరపోయారు. ప్రమాదం జరిగిన సమయంలో అత్యవసర వైద్యం అందాల్సిన ఆసుపత్రి గేట్లే మూసి ఉంటే.. ఆ వైద్యశాల ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న బాధితులను ఆసుపత్రి వద్దకు తీసుకొచ్చినా వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం, గేట్లు సైతం తెరవకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దీంతో చేసేదేమీ లేక బాధితుల స్నేహితులు అక్కడి నుంచే 108 అత్యవసర వాహనానికి సమాచారం అందించారు. 108 సిబ్బంది చేరుకున్న అనంతరం క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స కోసం సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.మునగాల మండల కేంద్రం జాతీయ రహదారి 65కు సమీపంలో ఉండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇలాంటి కీలక ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో అత్యవసర సమయాల్లో వైద్యం అందకపోతే ప్రమాద బాధితుల పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డీఎంహెచ్‌ఓ వెంటనే స్పందించి మునగాల ప్రభుత్వ వైద్యశాలను 24 గంటల వైద్య సేవలు అందించే కేంద్రంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు వెంటనే ప్రాథమిక చికిత్స, అత్యవసర వైద్యం అందేలా వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఆసుపత్రి ఉన్నా.. అత్యవసర వేళ తాళం వేసి ఉంటే ప్రజలకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్న స్థానికులు, ఇకనైనా అధికారులు కఠిన చర్యలు తీసుకుని మునగాలలో 24/7 వైద్య సేవలు అందేలా చూడాలని కోరుతున్నారు.

# కల్లెడ ఆర్డీఎఫ్ విద్యార్థుల రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక:



విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఆర్ డి ఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్

**పర్వతగిరి, ఆగస్టు 2 ( వుదయం ప్రతినిధి ):**

హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్-వనితా అచ్చుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.1000 మీటర్ల పరుగు పందెంలో ఎంపిహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఉషారాణి జిల్లా ప్రథమ స్థానం సాధించగా, బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని వెన్నెల జిల్లా ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. 100 మీటర్ల పరుగు పందెంలో బైపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని చందన జిల్లా ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. జావెలిన్ త్రో విభాగంలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యాకూబ్ జిల్లా తృతీయ స్థానం సాధించి కళాశాలకు మరో విజయాన్ని అందించాడు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్, ఫిజికల్ డైరెక్టర్ బి. రాజు, అధ్యాపకులు జయశంకర్, మహేశ్వర్, సైదులు, సంతోష్, దంజ్య, విల్సన్ బాబు, వేణు, గుంషావళి, ప్రవీణ్, శ్రీలత, ధనలక్ష్మి, తిరుమల తదితరులు ఘనంగా అభినందించారు.

# సమాజ సేవలో విశిష్ట సేవలకు దుబ్బా శ్రీనివాస్‌కు "సమాజ సేవా సామ్రాట్" అవార్డు.




**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 2.**

సమాజ సేవను జీవిత ధ్యేయంగా భావించి, కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ విశేష సేవలు అందిస్తున్న వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ కు ప్రతిష్టాత్మకమైన "సమాజ సేవా సామ్రాట్" అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాద్ నగరంలోని హరిహర కళాక్షేత్రం వేదికగా ఘనంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణతో పాటు దేశంలోని తొమ్మిది రాష్ట్రాల నుంచి వివిధ సామాజిక, సేవా సంస్థల్లో విశేష సేవలు అందిస్తున్న సేవాతత్పరులను గుర్తించి ప్రత్యేకంగా సత్కరించారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న సేవామూర్తులకు అవార్డులు ప్రదానం చేయగా, అందులో భాగంగా దుబ్బా శ్రీనివాస్‌కు "సమాజ సేవా సామ్రాట్" పురస్కారం అందజేయడం విశేషంగా నిలిచింది. దుబ్బా శ్రీనివాస్ గత ఎన్నో సంవత్సరాలుగా కేవలం ఒకే వర్గానికి పరిమితం కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం విశేష సేవలు అందిస్తున్నారు. నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించడం, పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల మనిషిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. సమాజ సేవలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా, తన వ్యక్తిగత పనుల కంటే ప్రజాసేవకే అధిక ప్రాధాన్యత ఇస్తూ నిరాడంబరంగా సేవలందిస్తున్న శ్రీనివాస్ సేవా స్ఫూర్తిని గుర్తించిన నిర్వాహకులు ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. ఆయన చేస్తున్న సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేంద్రవాడ వెంకటేశ్వర్, కోటా శంకరరావు, సినీరంగానికి చెందిన పలువురు ప్రముఖులు, లింబాద్రి, మున్సిపల్ చైర్మన్‌లు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, గురువులు మరియు సేవా సంస్థల ప్రతినిధులు హాజరై అవార్డు గ్రహీతలను అభినందించారు. దేశంలోని తొమ్మిది రాష్ట్రాల నుంచి వచ్చిన సేవా సంస్థల ప్రతినిధులతో పాటు వరంగల్ జిల్లా నుంచి సదాశివుడు, బద్రి, కృష్ణ, రఘు, సంతోష్, రమేష్ తదితరులు, దుబ్బా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా దుబ్బా శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి "సమాజ సేవా సామ్రాట్" అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ సేవలో మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం

**వరంగల్, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**

:ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో న్యూ వరంగల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 'ఓ సిటీ' క్లబ్ హౌస్‌లో నిర్వహించిన మెగా ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు ప్రారంభించారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డా. రాంబాబు (జనరల్ ఫిజీషియన్), డా. ప్రశాంత్ (ఆర్థోపెడిక్), డా. ప్రశాంత్ (న్యూరో ఫిజీషియన్), డా. రెహ్మాన్ షరీఫ్ (జనరల్ సర్జన్) పాల్గొని స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో 'ఓ సిటీ' క్లబ్ హౌస్ పాలకవర్గ ప్రతినిధులు చంద్రశేఖర్ జోగు, శ్రీనివాస్ రెడ్డి బొబ్బల, భాజూరి వేణుగోపాల్ పాల్గొని సహకారం అందించారు. శిబిరం విజయవంతం కావడానికి కృషి చేసిన హాస్పిటల్ సీఈఓ ఎం. విష్ణు మోహన్ రెడ్డి, మేనేజర్ ఎ. వైష్ణవి, మార్కెటింగ్ టీమ్, వైద్య సిబ్బందికి యాజమాన్యం ధన్యవాదాలు తెలిపింది. ప్రజారోగ్యమే ధ్యేయంగా "సేవే పరమో ధర్మః" అనే నినాదంతో న్యూ వరంగల్ హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రతినిధులు స్పష్టం చేశారు.

# కార్యకర్తకు అండగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల



నిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవల్లి నరేష్‌ను పరామర్శించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
వైద్య ఖర్చుల కోసం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత

**చండూరు, ఆగస్టు02 (వుదయం):**

పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇటీవల తీవ్ర అనారోగ్యంతో రెండు కిడ్నీలు, ఊపిరితిత్తుల (లంగ్స్) ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ (NIMS) ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు, 7వ వార్డు మెంబర్ రేవల్లి నరేష్‌ను ఆదివారం ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా నిమ్స్ ఆస్పత్రి వైద్యులతో స్వయంగా మాట్లాడిన కూసుకుంట్ల.. నరేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అతనికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను కోరారు. అనంతరం బాధితుడు నరేష్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. "ఎన్ని ఇబ్బందులు వచ్చినా భయపడకూడదని, మీకు నేను నిరంతరం అండగా ఉంటానని" ధైర్యం చెప్పారు. అంతేకాకుండా వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా తన వంతుగా రూ.20,000 ఆర్థిక సహాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బోడంగిపర్తి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి సత్తయ్య, 2వ వార్డు మెంబర్ వట్టికోటి శ్రీనివాస్, నాయకులు వర్కాల శ్రవణ్, ఎండి సత్తార్, రేవెల్లి శ్రీను, రేవెల్లి మహేష్, వర్కాల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**కొత్తగూడ ఆగష్టు 2(వుదయం ప్రతినిధి ):**

ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఉమ్మడి కొత్తగూడ మండలంలోని అన్ని ఆదివాసీ గూడెల్లో ఘనంగా నిర్వహించాలని తుడుం దెబ్బ,ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కుమ్రం భీం విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ కుమార్ మాట్లాడుతూ, ఆగస్టు 6 తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవం, ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రతి గూడెలో నిర్వహించి, అనంతరం మండల కేంద్రంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లెల సారయ్య, చుంచ సారయ్య, వట్టం సాయిలు, ఏంపల్లి సమ్మయ్య, పెనక లక్ష్మయ్య, సువర్ణపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్య సంకల్పంతో జీయర్ స్వామి చేపట్టిన శ్రీరామ హృదయ కలశ కార్యక్రమం



**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 2.**

వారిశ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపట్టిన "శ్రీరామ హృదయ కలశ" కార్యక్రమం ఆదివారం దాసరిపల్లె గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీరామ హృదయ కలశ సత్సంగ్, విష్ణు పారాయణం, ప్రత్యేక పూజలు, మంగళహారతులు భక్తిశ్రద్ధలతో సాగాయి. నర్సంపేట శాఖ వికాస తరంగిణి మహిళా సభ్యులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ మాట్లాడుతూ, జగదాచార్యులైన చిన్న జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటా విష్ణు పారాయణం జరగాలని, ప్రతి కుటుంబం శ్రీరామ నామస్మరణతో జీవించాలని ఆకాంక్షించారు. శ్రీరామ హృదయ కలశంలో భక్తులు రెండు బియ్యం గింజలు సమర్పించడం ద్వారా తమ హృదయంలో శ్రీరామునికి స్థానం కల్పించాలనే సందేశాన్ని జీయర్ స్వామి అందిస్తున్నారని తెలిపారు. సమాజ శ్రేయస్సు, శాంతి, ధర్మ పరిరక్షణ కోసం మరోసారి శ్రీరామరాజ్యం రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సట్ల వీరయ్య, గోదా పద్మ తదితరులు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసి శ్రీరామ భక్తి విశిష్టతను వివరించారు. శ్రీవైష్ణవ అర్చక స్వామి ముదుంబై రామానుజాచార్యులు శ్రీరామ హృదయ కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతి సమర్పించారు. అనంతరం విష్ణుమూర్తి అవతార ఘట్టాలను వివరిస్తూ పాలకడలిలో శేషతల్పంపై మహావిష్ణువు పాదాలను తాకాలని తపించిన తాబేలుకు, మరుజన్మలో గుహుడిగా జన్మనిచ్చి శ్రీరాముని ఆలింగనం చేసే మహాభాగ్యం కలిగించాననే పురాణ గాథను వివరిస్తూ దైవ మహిమను భక్తులకు వివరించారు. కార్యక్రమం చివరలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు శ్రీరామ హృదయ కలశాన్ని స్పర్శించి పిడికెడు బియ్యం సమర్పించారు. ప్రతి కుటుంబంలో శ్రీరాముని కృప, దైవ అనుగ్రహం, సుఖశాంతులు నెలకొనాలని ప్రార్థనలు చేశారు. అనంతరం సజీవని ఆశ్రమంలో విద్యార్థుల సమక్షంలో శ్రీరామ హృదయ కలశ కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో శ్రీరామ అష్టోత్తర శతనామ పూజ, విష్ణు పారాయణం నిర్వహించగా విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా కమిటీ సభ్యులు రాధాకృష్ణ, దయాకర్, తిరుమాల్, తిరుమల దేవస్థానం బాధ్యులు కృష్ణమూర్తి, మహిళా సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, వికాస తరంగిణి అధ్యక్షులు ఎం వి కృష్ణారావు, కోశాధికారి ఎం రేణుక, వైస్ ప్రెసిడెంట్ వెంశెట్టి రమాదేవి, శ్రీనివాస్, కల్పన, నిర్వాహకులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామీణ వైద్యుల మండల కమిటీ ఎన్నిక

.అధ్యక్షుడిగా పాడిశెట్టి సైదులు గౌడ్

**పెద్దవంగర, ఆగస్టు 2 (వుదయం ప్రతినిధి):**

పెద్దవంగర మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గ్రామీణ వైద్యుల సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడిగా పాడిశెట్టి సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుదగాని రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పాడిశెట్టి సైదులు గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు తమ అర్హతలు, నిబంధనలకు లోబడి మాత్రమే వైద్య సేవలు అందించాలని సూచించారు. అర్హతకు మించిన వైద్యం చేయరాదని, అత్యవసర లేదా క్లిష్ట పరిస్థితుల్లో రోగులను వెంటనే సమీప ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రులకు పంపాలని సభ్యులకు సూచించారు. అలాగే గ్రామీణ ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడం, వైద్య నైతిక విలువలను పాటించడం, సంఘం ఐక్యతను కాపాడడం ప్రతి సభ్యుడి బాధ్యత అని తెలిపారు.ప్రధాన కార్యదర్శి సుదగాని రామ్మూర్తి మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సంఘం సమిష్టిగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా పులుగుజ్జు రామచంద్రు, కోశాధికారిగా కనుకుంట్ల సంపత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామీణ వైద్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సింగరేణి జిఎంగా ఎస్ వెంకటాచారి

**ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను కలిసిన జి ఎం ఎస్. వెంకటా చారి.**

**సత్తుపల్లి ఆగస్టు 3 (వుదయం ప్రతినిధి)**

సత్తుపల్లి పట్టణం క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు మట్టా రాగమాయి దయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా , పూలబొకే తో సత్కరించిన సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి. శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి సింగరేణి ఏరియా అభివృద్ధి , ఉద్యోగుల సంక్షేమం , సత్తుపల్లి నియోజకవర్గానికి సింగరేణి సంస్థ ద్వారా అందించే పలు సంక్షేమ కార్యక్రమాలు , అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం బొల్లం శ్రీనివాస్ , జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ , కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈరాగాని విమలకు ఘన నివాళి

*మాజీ వరంగల్ ఏఎంసి వైస్ ఛైర్మెన్ ఏడుదొడ్ల జీతేందర్ రెడ్డి
*పర్వతగిరి పిఏసిఎస్ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్

**పర్వతగిరి, ఆగష్టు 2 ( వుదయం ప్రతినిధి ):**

పర్వతగిరి మండలం అన్నారం గ్రామ మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఈరాగాని సాంబయ్య సతీమణి కీ,, శే ఈరాగాని విమల ప్రథమ సంవత్సరం వర్ధంతి కార్యక్రమానికిమాజీ వరంగల్ ఏఎంసి వైస్ ఛైర్మెన్ ఏడుదొడ్ల జీతేందర్ రెడ్డి,పర్వతగిరి పిఏసిఎస్ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్ హాజరై వారి చిత్ర పటానికి పూల మాలల తో సంతాపం తెలిపి కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ మనోహర్.. లక్ష్మణ్ లను పరామర్శించినారు. మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే.షబ్బీర్ ఆలీ పర్వతగిరి పిఏసిఎస్ డైరెక్టర్ దొమ్మటి లక్ష్మి నారాయణ , గొల్లపెల్లి మహేందర్ , ఇస్మైల్ కర్ణాటక నర్సింగం , బుర్ర యాకయ్య , సాయిబాబా , యాకంభ్రం , అబర్ల రాజు , దేవీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 4 న ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**మహాదేవపూర్ ఆగస్టు 02(వుదయం ప్రతినిధి):**

ఈ నెల 4వ తేదీన మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ విద్యావతి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య శిబిరంలో ఏం ఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రి నుండి క్యాన్సర్ నిపుణులు వస్తారని క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు,ముందస్తు గుర్తింపు కోసం ఈ నెల 4వ తే మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించనున్నారని తెలిపారు.నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఆంకాలజీ డాక్టర్లచే వ్యాధి నిర్ధారణ, అవసరమైన వారికి మెరుగైన చికిత్సపై సలహాలు క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలు, పొగాకు వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కొంగ మహేష్ జ్ఞాపకార్థం అల్పాహార వితరణ



**హనుమకొండ టౌన్, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి) :**

గ్రేటర్ వరంగల్ హనుమకొండ ప్రాంతంలోని వడ్డేపల్లి చర్చి సమీపములో ఒయాసిస్ అనాధ ఆశ్రమములో ఆదివారం లయన్, ఇంజనీర్ కొంగ మోహన్ కుమారుడు కొంగ మహేష్ జ్ఞాపకార్థం అల్పహార వితరణ చేశారు. కొంగ మోహన్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పది అన్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చదువుతోనే సమాజములో గుర్తింపు వస్తుందని చెప్పారు.విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హనమకొండ అధ్యక్షుడు లయన్ వంగరి అశోక్ కుమార్ ,ప్రధాన కార్యదర్శిలయన్ పోకల నీల్,లయన్ సామల ప్రభాకర్, లయన్ అనుముల తెజా పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు



**చెన్నారావు పేట ఆగస్టు 2 ( వుదయం ప్రతినిధి )**

చెన్నారావు పేట మండల నాయకులు మూడవ రోజు కార్యక్రమానికి మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్.మాజీ సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్. మండల నాయకులు ములుక సాంబయ్య,మాజీ సర్పంచ్లు బోడ సమూ నాయక్. బాదవతు వీరన్న. మాజీ ఎంపిటిసి కేశవరెడ్డి. అంగోత్ వీరసింగ్. మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్.నాయకులు మల్ల వీరారెడ్డి బానోత్ గణేష్ మెడి సతీష్. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు , అభిమానులు హాజరై పెద్దన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు